## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA


Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 1 | volume: 1 , Issue: 1 | మంగళవారం 29 జులై 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీను ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి జులై 28( మనవార్త)** ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల ఫిజికల్ సైన్స్ విభాగం నిర్వహించిన జాతీయ సదస్సు"ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ" ను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఘనంగా ప్రారంభించారు. ఈ విశిష్ట ఘట్టాన్ని పురస్కరించుకొని కళాశాల డైరెక్టర్ బ్రదర్ జాన్ కలరక్కల్ హృదయపూర్వక స్వాగత వ్యాఖ్యలతో సభను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి జయంతి రెడ్డి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు, విద్యార్థులకు ఈ సదస్సు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు దాని ముఖ్యాంశాలను, లక్ష్యాలను విశదంగా వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ విశిష్ట జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. అనంతరం గవర్నర్ ఈ అంతర్జాతీయ సదస్సును అధికారికంగా ప్రారంభిస్తూ, సదస్సు స్మరణికను ఆవిష్కరించారు.తన ప్రారంభ భాషణలో గవర్నర్ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి అవసరంపై దృష్టి సారించారు. "తెలంగాణ రాష్ట్రం శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగంగా ముందుకు సాగుతోంది" అని హర్షాతిరేకంగా పేర్కొన్నారు. భవిష్యత్తును నిర్మించడంలో విజ్ఞానం, ఆవిష్కరణల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ, అకడమిషియన్లు,పరిశోధకులు కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఉద్భోధించారు. ఈ సందర్భంలో గవర్నర్ మహాత్మా గాంధీ "శాస్త్రం మానవత్వంతో కలిసినపుడే సమాజానికి అసలైన మేలును కలిగిస్తుంది" అనే సందేశాన్ని ప్రస్తావించారు. అదేవిధంగా, డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం శాస్త్ర విజ్ఞానంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని గుర్తుచేశారు. అబ్దుల్ కలాం ఎప్పటికీ శాస్త్రాన్ని మానవత్వానికి ఒక గొప్ప వరంగా భావించేవారు. ఆయన ప్రకారం శాస్త్రం అనేది మానవాళికి అభివృద్ధి సాధించడానికి ఒక శక్తివంతమైన సాధనం. శాస్త్ర విజ్ఞానాన్ని మానవ హితానికి వినియోగించాలే గానీ దుర్వినియోగం చేయరాదు అని ఆయన హెచ్చరించారు.అతని ప్రత్యేక హాజరును గుర్తిస్తూ, సంప్రదాయ గౌరవాలతో గవర్నర్‌హానిహౌసత్కరించారు.


## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు



- పాక్ ఓటమిని అంగీకరించి కాళ్లబేరానికి వచ్చింది...
- రాజ్‌నాథ్ సింగ్...

పహాల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ముగియలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతానికి విరామం ఇచ్చినట్లు చెప్పారు. దాయాది తోకజాడిస్తే గట్టిగా బదులు ఉంటుందని హెచ్చరించారు. లోక్‌సభ లో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడారు. త్రివిధ దళాల పరాక్రమాన్ని చూసి పాక్ తట్టుకోలేకపోయిందని చెప్పారు. వెంటనే కాళ్ల బేరానికి వచ్చిందన్నారు. పాక్ డీజీఎంవో వెంటనే భారత్‌ను సంప్రదించినట్లు చెప్పారు. 'మన సైనిక దళం చేసిన ఖచ్చితమైన దాడుల తర్వాత పాక్ కాళ్లబేరానికి వచ్చింది. ఓటమిని అంగీకరించింది. యుద్ధాన్ని ఆపాలని ప్రతిపాదించింది. ప్రస్తుతానికి ఈ ఆపరేషన్‌ను ఆపాం. భవిష్యత్తులో పాకిస్థాన్ దాడులకు పాల్పడితే.. గట్టిగా బదులిస్తాం' అని రాజ్‌నాథ్ హెచ్చరించారు. పాక్ దాడులను మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిందని రాజ్‌నాథ్ తెలిపారు. పాక్ నుంచి వచ్చిన అన్ని దాడులను ఎదుర్కొన్నట్లు చెప్పారు. మన వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు. సైనిక సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదని రక్షణమంత్రి మండిపడ్డారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని లోక్‌సభలో గట్టిగా చెప్పారు. సైనిక చర్యలపై ప్రశ్నలు వేసేటప్పుడు ఆచితూచి, ఆలోచించి ప్రశ్నించాలని విపక్షాలకు సూచించారు.

## గబ్బిలాల మాంసాన్ని చికెన్‌గా అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



తమిళనాడులోని సేలం జిల్లాలో దారుణమైన ఘటన వెలుగు చూసింది. ఒమలూర్ సమీపంలోని డానిష్‌పేట్టై వద్ద గబ్బిలాలను వేటాడి, వాటిని వండి, ఆ మాంసాన్ని చికెన్‌గా విక్రయిస్తున్నారనే ఆరోపణలపై ఇద్దరు వ్యక్తులను అటవీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిని కమల్, సెల్వంగా గుర్తించారు. తోప్పూర్ రామస్వామి అటవీ పరిధిలో పలుమార్లు గన్‌షాట్‌ల శబ్దాలు వినిపించినట్టు అటవీ అధికారులకు సమాచారం అందింది. ఈ సమాచారం ఆధారంగా ఫారెస్ట్ రేంజర్ విమల్ కుమార్ నేతృత్వంలోని ఒక బృందం తనిఖీ చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుంది. ఈ ఇద్దరు వ్యక్తులు అటవీ ప్రాంతంలో ఫ్రూట్ బ్యాట్‌లను వేటాడి, వాటిని వండి, చికెన్ మాంసంగా విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.వీటిని వేటాడటం లేదా అమ్మడం పూర్తిగా చట్టవిరుద్ధం. ఈ నేరానికి గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు. 2021లో తుమకూరు జిల్లాలో 25 ఫ్రూట్ బ్యాట్‌ల కళేబరాలను రవాణా చేస్తుండగా అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అప్పుడు కూడా వాటిని మాంసం కోసం బెంగళూరు, తుమకూరులో అమ్మేందుకు రవాణా చేస్తున్నారని తెలిసింది. ఫ్రూట్ బ్యాట్‌ల వేట వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అరెస్టయిన కమల్, సెల్వంపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 సెక్షన్ 9, 39 కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## పంచాయతీ ఎన్నికలపై చర్చ!

- సచివాలయంలో తెలంగాణ మంత్రివర్గ సమావేశం
- కులగణనపై నిపుణుల కమిటీ నివేదికపై చర్చిస్తున్న కేబినెట్
- పంచాయతీలకు రిజర్వేషన్ల ఖరారుకు ముగిసిన హైకోర్టు గడువు

కులగణనపై నిపుణుల కమిటీ నివేదికతో పాటు పలు కీలక అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. పంచాయతీలకు రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు ముగియడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సమాలోచనలు చేసే అవకాశం ఉంది. గోశాలల నిర్మాణం, గిగ్ వర్కర్ల పాలసీ, సాగునీటి ప్రాజెక్టుల అంచనాల పెంపు వంటి అంశంపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై దిల్లీలో రాహుల్ గాంధీతో కూడా ప్రభుత్వ పెద్దలు చర్చించారు. పంచాయతీల రిజర్వేషన్ల ఖరారుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. రిజర్వేషన్ల ఖరారు కోసం హైకోర్టు విధించిన గడువు ముగిసింది. మరోవైపు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు, ఆర్డినెన్స్ అంశాలు ఎటూ తేలలేదు. రిజర్వేషన్లపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించే అవకాశం ఉంది. ముసాయిదా బిల్లుపై చర్చ : పంచాయతీ రిజర్వేషన్లతో పాటు గోశాలల పాలసీపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మొదటి దశలో నాలుగు ప్రాంతాల్లో విశాలమైన గోశాలలు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం సిద్ధం చేసిన ముసాయిదా బిల్లుపై కూడా చర్చ జరగొచ్చని భావిస్తున్నారు. కొత్తగా ప్రారంభించనున్న జూనియర్ కాలేజీల్లో బోధన, బోధనేతర పోస్టులను మంజూరు చేసే అవకాశం ఉంది. ఆగస్టు 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న రేషన్ కార్డుల పంపిణీపై కూడా చర్చించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపుపై కూడా కేబినెట్ సమాలోచనలు చేసే అవకాశం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల అంచనాల పెంపుపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మత్స్య సహకార సంఘాలకు పర్సన్ ఇంఛార్జిల నియామకంతో పాటు జిల్లాల పర్యటనల్లో మంత్రులు పరిశీలించిన అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.


## ఆ నిధులు పక్కదారి పట్టించారు...



- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది..
- ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి...
- ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవు...
- కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్...

హైదరాబాద్: గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో ఇవాళ(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.


## శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద



- 3 గేట్లు 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల...

శ్రీశైలం : శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతున్నది. దీంతో అధికారులు 3 గేట్లను 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లోకి ఇన్ ఫ్లో 1,69,044 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1,47,195 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులు గా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.7080 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202.0439 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. మరోవైపు ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండాలా మారింది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కాగా, సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది.

## ఇళయరాజా పిటీషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. సంగీతానికి సంబంధించిన 536 వర్క్స్ అంశంలో ఇళయరాజా కాపీరైట్ కేసు వేశారు. అయితే బాంబే హైకోర్టులో ఉన్న ఆ కేసును మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆయన అభ్యర్థించారు. ఆ పిటీషన్‌ను ఇవాళ సుప్రీం తిరస్కరించింది. సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్, ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఆ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా సుమారు 1500 చిత్రాలకు 7500 పాటలు కంపోజ్ చేశారు. అయితే ఇళయరాజాకు చెందిన మ్యూజిక్ ఎన్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ వద్ద ఉన్న 536 పాటలను అక్రమంగా వాడుకుంటున్నట్లు సోనీ మ్యూజిక్ ఎంటర్‌టైన్మెంట్ ఇండియా సంస్థ ఆరోపించింది. ఈ నేపథ్యంలో 2022లో బాంబే హైకోర్టు కేసు దాఖలు చేసింది. ఆ 536 పాటలను ఓరియంటల్ రికార్డ్స్ ఎకో రికార్డింగ్ నుంచి తీసుకున్న సోనీ కంపెనీ చెప్పింది. అయితే ఆ మ్యూజిక్ వర్క్స్ విషయంలో కేసు దాఖలు చేసిన ఇళయరాజా.. పిటీషన్‌ను మద్రాసు హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరారు. సోనీ సంస్థ క్లెయిమ్ చేస్తున్న 536 పాటల్లో 310 పాటలపై మద్రాసు హైకోర్టులో కేసు విచారణ జరుగుతున్నట్లు ఇళయరాజా పేర్కొన్నారు. ఇళయరాజా కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్‌తో పాటు అడ్వకేట్ ఉత్సవ్ త్రివేది వాదిస్తున్నారు.

## మచ్చ బొల్లారం మార్కెట్‌లో డ్రైనేజ్ సమస్య ప్రజలకు, వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133వ డివిజన్ మచ్చ బొల్లారం మార్కెట్‌లో గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ సమస్య తీవ్ర రూపం దాల్చింది. మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకునే ప్రాంతమంతా మురుగునీటితో నిండిపోవడంతో వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కూరగాయలు కొనడానికి వచ్చే ప్రజలు మురుగునీటిలో నడవాల్సి వస్తోంది.బి ఆర్ ఎస్ మైనారిటీ నాయకుడు జావిద్ మాట్లాడుతూ. మార్కెట్‌లో దుర్వాసనతో పాటు దోమల పెరుగుదలతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.వ్యాపారులు తమ సరుకులను కాపాడుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు.మార్కెట్ చుట్టుపక్కల పరిశుభ్రత లేకపోవడంతో పర్యావరణ కాలుష్యం మరింత పెరుగుతోంది.వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు పలుమార్లు అధికారులను సంప్రదించినా, సమస్య ఇంకా పరిష్కారం కాలేదని వాపోతున్నారు. వెంటనే జిహెచ్ఎంసి చర్యలు తీసుకొని డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.ఈ పరిస్థితి కొనసాగితే ప్రజారోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించాలని మార్కెట్ వ్యాపారులు విజ్ఞప్తిహొచేస్తున్నారు.

## ఎంజీ నగర్ లో పలహారం బండిని బంటి సింగ్ ఆధ్వర్యంలో



**మల్కాజ్గిరి జిల్లా జూలై 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి నియోజకవర్గంమచ్చ బొల్లారం 133 ఎంజి నగర్ భూలక్ష్మమ్మ గుడిలో భక్తిశ్రద్ధలతో పలహారం బండిని బంటి సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మైనారిటీ ఇంచార్జ్ జావిద్,మహేష్,దేవేందర్ యువత ఉత్సాహంగా ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక నాయకులు యువజన సంఘ సభ్యులు కలిసి స్నేహభావంతో ఈ వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మైనారిటీ నాయకుడు జావిద్ మాట్లాడుతూ.స్థానిక నాయకులు యువజన సంఘ సభ్యులు కలిసి స్నేహభావంతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించాముహొఅన్నారు.

## బాత్రూంను ఇళ్లుగా మార్చుకున్న అబేధ బేగం



**రాయపోల్ 28(మన వార్త ప్రతినిధి బి. భూషణంగౌడ్ )**

రాయపోల్ మండలం, మంతూర్ గ్రామంలో గత కొంతకాలంగా అబేధ బేగం బాత్రూంలో జీవనం కొనసాగిస్తుంది. కొడుకు కాజా గతంలో గ్రామానికి కరెంటు ఎల్పర్గా పనిచేసాడు. ప్రమాదావషాత్తు షాక్ గురై మృతి చెందినాడుఆ తరువాత కోడలు కూడా ఆరోగ్యం బాగాలేక చనిపోయింది. ఇక అబేధబేగం ఒంటరిగా మిగిలిపోయింది. అనుకోకుండా ఇళ్ళుకూడా కాలిపోయింది. తినడానికి తిండి లేక, ఉండడానికి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ చిన్న బాత్రూంలో జీవనాన్ని కొనసాగిస్తుంది. గతంలో అబేదాబేగం అంగన్వాడీ స్కూల్లో ఆయాగా పనిచేసింది. తన బాధని ప్రభుత్వానికి చేరవెయగలరని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## రోడ్డుపై డ్రైనేజ్ నీళ్లు సమస్యతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 28 వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133వ డివిజన్ సాయిబాబా నగర్ కాలనీ నుండి లయోలా కాలేజ్ దారిపై గత పది రోజులుగా డ్రైనేజ్ నీరు పొంగిపొర్లుతూ వస్తోంది. దీనివల్ల అక్కడి స్టూడెంట్స్, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.లయోలా కాలేజ్‌కు నడిచి వెళ్తున్న విద్యార్థులపై మురికినీరు చిమ్మడంతోఅసహనంగా మారింది.అల్వాల్ ఐజి స్టాచు నుండి సుచిత్ర దారి వెళ్తున్న వాహనాల వల్ల డ్రైనేజ్ నీరు రోడ్డంతా వ్యాపిస్తోంది.దుర్వాసన కారణంగా కాలనీ వాసులు, దారిన పోయే ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.గత పది రోజులుగా ఈ సమస్య కొనసాగుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తోంది.జిహెచ్ఎంసి అధికారులు ఏం చేస్తున్నారు. ప్రతిరోజూ మేము ఈ మురికి నీటితో ఇబ్బందులు పడుతున్నాం.రోడ్డుపైన నడవడం కూడా కష్టంగా మారింది"అని కాలనీ ప్రజలుమండిపడుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలనిహొకోరారు.

## ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి...



**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 81 అర్జీల స్వీకరణ...**

**-జిల్లా రెవెన్యూ.. స్థానిక సంస్థల కలెక్టర్లు వీరారెడ్డి భాస్కరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 81 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 59 , జిల్లా పంచాయతీ శాఖ 9 , జిల్లా సంక్షేమ శాఖ 3 , మున్సిపాలిటీ 3 , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2 , జిల్లా విద్యా శాఖ 2 , సర్వే ల్యాండ్స్ , అటవీ శాఖ , విద్యుత్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , హౌసింగ్ పి.డి విజయ సింగ్ , వివిధ శాఖల జిల్లా అధికారులుహొపాల్గొన్నారు.

## సింగభూపాలెం ప్రాజెక్టు కు శాశ్వత పరిష్కారం ఎప్పుడు సింగభూపాలెం ప్రాజెక్టు కంగుబాటు గుర్రైన దానిని సందర్శించిన



07/28/2025, 11:24

**-సిపిఎం బృందం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 28 (మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్:-ఈ రోజున సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సింగభూపాలెం ప్రాజెక్టుని సిపిఎం బృందంతో సందర్శించినారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగభూపాలెం ప్రాజెక్టు 1936 లో ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని 2600 ఎకరాలకు సాగు నీరు అందే విధంగా నాటి కాకతీయుల కాలంలో ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని ఈ ప్రాజెక్టు వాగున్నచోట నిర్మాణం చేసి 1986లో అమరజీవి కాసాని ఐలయ్య నాయకత్వంలో కట్ట కుంగుబాటు గురైనచోట ప్రజల సహకారంతో ఆధ్వర్యంలో కుంగుబాటు గురైన చోట సిమెంట్ కట్టలు వేసి అక్కడ పార్టీ ఆధ్వర్యంలోని చెరువు కట్ట కాపాడుకున్నారని తిరిగి గత మూడు సంవత్సరాలుగా లూజు సాయిలు ఉన్నచోట బలహీనమైన భూమి ఉన్నచోట వాగు ప్రవహించే ప్రాంతంలో ఎదురుగా ప్రొటెక్షన్ వాల్ నిర్మించి ఎండాకాలంలో నీళ్లు లేనప్పుడు ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలని అనేక సందర్భాల్లో అధికారులు చెప్పినప్పటికీ మీనమేషాలు లెక్కగడుతు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అమరజీవి కాసాని ఐలయ్య గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు మరమ్మత్తులు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ అనేక సందర్భాల్లో పోరాటం చేశారని చెరువు కట్ట మరమ్మత్తు చేయలేక అలుగును బాంబులతో కూల్చివేసి చివరి భూముల నీళ్లు అందకుండా చేశారని అధికారులు ఇప్పటికైనా ఏదైతే బలహీనంగా ఉ ఒడి కుంగుబాటు గురవుతుందో చెరువు కట్ట అక్కడ నీళ్లు లేనప్పుడు వేసవికాలంలోనే ప్రొటెక్షన్ వాల్ నిర్మించి దీని శాశ్వత పరిష్కారం చూపాలని తర్వాత పర్యాటక కేంద్రం చేయాలని అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మంత్రులు పర్యాటక కేంద్రం కాదు దీనికి శాశ్వత పరిష్కారం చూపి చివరి భూములకు నీళ్లు అందే విధంగా ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టాలని లేనిచో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతుందని సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, కాత్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, బచ్చలకూర శ్రీనివాస్, నర్రా శివరామకృష్ణ, చింతల శ్రీను, నల్లగొపు పుల్లయ్య, బాలు వెంకటేశ్వర్లు, బాణోత్ జ్యోదిరాం, కోలాహలం శ్రీధర్ రాజు, కొమరరెడ్డి, కసనబోయిన గంగయ్య,బాబా, పాపారావు, సట్టు నరసింహారావు, నల్లగొర్ల వేణు, పగడాల లక్ష్మణ్,నాగ కృష్ణ, తదితరులుహొపాల్గొన్నారు

## రామాయంపేట మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు...



**రామాయపేటజి జూలై 28(మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు సహకారంతో రామాయంపేట పట్టణాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ సుందరీ కరణ చేస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు అన్నారు.రామయంపేట మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి టి పి సి సి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు గత 15 రోజుల క్రితం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామన్నారు. రామయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో మున్సిపాలిటీ తో పాటు మండలాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి,మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, ఫ్లోవెల్ కృష్ణారెడ్డి, ఎనిశెట్టి అశోక్, అల్లాడి వెంకటేష్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, మట్టి యాదగిరి, తొనిగండ్ల శంకరయ్య, కొత్త శ్రీనివాస్, వినయ్ సాగర్, కాలనీవాసులు తదితరులుహొపాల్గొన్నారు

## దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ అల్వాల్



**మల్కాజ్గిరి జిల్లా జూలై 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ మచ్చ బొల్లారం రెడ్డి బస్తీలోని పురాతన రామకృష్ణ మఠం ఆధీనంలో ఉన్న సర్వే నెంబర్ 91, 1 ఎకరం 14 గుంటల దేవాదాయ శాఖకు చెందిన భూమి ప్రైవేట్ వ్యక్తులకు 33 సంవత్సరాల గాను సంవత్సరానికి కేవలం 20,000 చొప్పున లీజుకు ఇవ్వబడి ఉ ఒదన్న విషయం వెలుగులోకి వచ్చింది.ఈ అన్యాయ ఒప్పందాన్ని రద్దు చేయాలంటూ అల్వాల్ సర్కిల్ భారతీయ జనతా పార్టీ మూడు డివిజన్లు కలిసి బొగ్గులకుంటలో గల దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డి. కృష్ణవేణి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.రామకృష్ణ మఠం ఆధీనంలో గల దేవాదాయ శాఖ భూమి లీజుకు ఇవ్వబడిన అంశంపై తీవ్ర వ్యతిరేకత.సంవత్సరానికి కేవలం ?20,000 కే 33 సంవత్సరాల లీజు %-% ఇది అన్యాయం అని బీజేపీ ఆరోపణ.భూమిని దేవాదాయ శాఖ ఆధీనంలో ఉంచి, భవిష్యత్ తరాలకు కాపాడాలని డిమాండ్.ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక భావాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే లీజ్ రద్దు చేయాలని విజ్ఞప్తిహొచేశారు.

## సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కంచర్ల




**భద్రాది కొత్తగూడెం జిల్లా జూలై 28(మన వార్త ప్రతినిధి )**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు జూలై 26 27 తేదీలలో అశ్వరావుపేటలో అత్యంత వైభవంగ నిర్వహించబడ్డాయి జిల్లా వ్యాపితంగా 23 మండలాల నుండి 1700 మంది సిపిఐ పార్టీ ప్రతినిధులు హాజరై రెండు రోజులు మహాసభలను విజయవంతం చేయడం జరిగినది, సుమారు పది సంవత్సరాల ప్రజలకు నుండి కమ్యూనిస్టు పార్టీ కోసం ఆటో వర్కర్స్ యూనియన్ ఆశా అంగనవాడి మధ్యాహ్నం భోజనంవర్కర్స్ గ్రామపంచాయతీ యూనియన్ అసంఘటిత కార్మిక రంగాలలో తనదైన నాయకత్వ శైలిలో ప్రజాసంఘాలను నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తూ సిపిఐ పార్టీకి విధేయుడుగా ఉంటూ కొత్తగూడెం మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు కౌన్సిల్ సభ్యుడిగా పోటీ చేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిచి 8వ వార్డు అభివృద్ధిలో ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతూ పార్టీకి ప్రజా సంఘాలకు సేవలు అందిస్తున్న కంచర్ల జమలయ్యకు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగినదిఈ మహాసభల్లో సిపిఐ పార్టీ భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన రానున్న గ్రామ పంచాయితీ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల వ్యూహరచన పై చర్చించడం జరిగినది అనంతరం భద్రాది కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ లోరామవరం ప్రాంతానికి చెందిన కంచర్ల జమ లయ్య జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగినది ఇందుకు కంచర్ల జములయ్య స్పందిస్తూ నాపై నమ్మకం విశ్వాసంతో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించిన కొత్తగూడెశాసనసభ్యులు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాష పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలుహొచెప్పుకున్నారు


## నిరుపేదలకు కేసీఆర్ కిట్లు అందజేసిన బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు



**వేములవాడ , జూలై 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

గ్రామీణ ప్రాంతాల్లో కేసీఆర్ కిట్టు నిరుపేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బాలింతలకు కేసిఆర్ కిట్లను ఆయన సోమవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతంలో తో పాటు పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి చెందిన నిరుపేదలకు కెసిఆర్ కిట్లను ఇచ్చేవారని గుర్తు చేశారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో నిరుపేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, ఇప్పటికైనా కేసీఆర్ కిట్లను యథావిధిగా కొనసాగించాలన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ నాయకులు పడిగల శ్రీనివాస్, నగరం శంకర్, ఎన్నం శ్రీధర్, పోతరాజు శేఖర్, మోత్కుపల్లి రాజమల్లు, బోదాసు గంగయ్య, ఐరిని రవి,, శ్రావణ్, రాములు,అఖిలేష్, వెంకటేష్, రాజు, గున్ని,ప్రేమ్, సుధీర్, హేమంత్,బాలింతలుహొపాల్గొన్నారు.

# నేను రాను కొడుకో ప్రైవేటు దవాఖానకు....




**-ఆసుపత్రులకు వెళ్ళితే ఇళ్లు ఒళ్లు రెండు గుళ్ళ...**

**-స్వతహా మెడికల్ షాపు..స్కానింగ్ సెంటర్ల టెన్షల పేరుతో అనవసర పరీక్షలు...**

**-సర్కార్ లో డ్యూటీ.. ప్రైవేటు లో లూటీ...**

**-మూడు పువ్వులు..ఆరు కాయలుగా మెడికల్ దందాలు...**

**-చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న జిల్లా వైద్య అధికారులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న భువనగిరి డివిజన్ లో ప్రజలకు అందుబాటు ఉండాల్సిన వైద్యం వ్యాపారంగా మారింది. శాంతికి చిహ్నమైన స్వచ్ఛమైన తెల్ల రంగు బట్టల వేసుకొని పేదలకు వైద్యం అందించాల్సిన కొందరు వైద్యులు ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వైనం. ప్రైవేటు ఆసుపత్రిల వద్ద స్వతహా మందులు షాపులు..ఇక్కడే స్కానింగ్ పరీక్షలు చేస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని పలువురు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మందులు షాపులు అలాగే పలు రకాల పరీక్షలు ఇక్కడ నిర్వహించడం పై అధికారుల తనిఖీలు నామ మాత్రంగా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. (జనరిక్) అంటే కల్తీ మందులు అమ్ముతూ సొమ్ము చేసు కుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రాదమిక వైద్యానికి అవసరము లేని వైద్య పరీక్షలు చేస్తూ సామాన్య మధ్య తరగతి ప్రజలను దోచు కుంటున్నారని కొంత మంది బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జ్వరము , దగ్గు , జలుబు లాంటి లక్షణాలతో ఆసుపత్రికి వెలితే పరీక్షల పేరుతో నిలువు దోపిడి చేస్తున్నారని రోగులు ఆందోళన చెందుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇలాంటి అక్రమ వైద్య దోపిడీల పై సరైన తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆసుపత్రికి వచ్చే రోగులుహొకోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు.వాస్తు పూజ లికార్యక్రమంలి



**తొగుట 28(మన వార్త ప్రతినిధి బి . భూషణంగౌడ్ )** తొగుట మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో బండారు వెంకటేష్ గౌడ్. ఇందిరమ్మ ఇల్లు వాస్తు పూజ చేయించి అనంతరం కాంగ్రెస్ పార్టీ.నిరుపేదల కల సహకారం చేసిందని. కుటుంబ సభ్యులందరు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి. చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంచి సంతోషాన్నిహొవ్యక్తంహొచేసారు.

# యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ 1.25 కోట్లు




**-సింగరేణి ఉద్యోగులకు శాలరీ ఎకౌంటు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో కలిగినవారికి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 28 (మన వార్త ప్రతినిధి)**

సింగరేణి యాజమాన్యం వారు ఉద్యోగుల సంక్షేమం అలాగే వారి శ్రేయస్సు కొరకు ఇంతగానో కృషి చేస్తుంది అందులో భాగంగా సింగరేణి యాజమాన్యం వారు గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వారితో వారి బ్యాంకు నందు శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులస్తులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ ను కోటి రూపాయల నుండి కోటి 25 లక్షల రూపాయల వరకు ఇచ్చేలా ఒప్పందం చేసుకోవడం జరిగింది.నూతనంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐ.ఆర్.ఎస్) ఆధ్వర్యంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారితో యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై కోటి 25 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ పై ఒప్పందం చేసుకోవడం జరిగింది.కావున ఉద్యోగస్తులందరూ వారి అనుకూలతను బట్టి పై తెలిపిన బ్యాంకులలో నూతనంగా ఒప్పందం జరిగిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ నందు వారి శాలరీ ఎకౌంటును కలిగి ఉన్నట్లయితే దురదృష్టవశాత్తు ఏమైనా యాక్సిడెంట్ ప్రమాదాల జరిగి మరణించిన ఉద్యోగస్తుల కుటుంబాలకు పై తెలిపిన యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కరేజ్ క్రింద బ్యాంకు నుండి వారి కుటుంబ సభ్యులకు రూపాయలు కోటి నుండి కోటి 25 లక్షలు కవరేజ్ ప్యాక్ గా ఇవ్వడం జరుగుతుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు తెలియజేసారుఅలాగే ఈ అవకాశాన్ని ఉద్యోగస్తులు అందరూ తప్పక సద్వినియోగపరచుకోవాల్సిందిగాహొసూచించారు.

# ఐటిఐ టెక్నాలజీలో 2025 విద్యా సంవత్సరానికి ప్రవేశాల స్వీకరణ...




**-అందుబాటులో కొన్ని కోర్సులు ప్రిన్సిపల్ కన్వీనర్ బి. హరికృష్ణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం యువతలో శిక్షణ నైపుణ్యలను , అద్భుత ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు ఐటిఐ లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో 2025 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కోరుతున్నారు. ఐటిఐలో ఈ దిగువ తెలిపిన కోర్సులో అందుబాటులో ఉన్నాయి అని ప్రిన్సిపల్ , కన్వీనర్ బి హరికృష్ణ తెలియజేసినారు. (1) మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ , (2) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ , డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ , (3) ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ , (4) బేసిక్ డిజైనర్ , వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్) (5) అడ్వాన్స్ సి ఎన్ సి మిషన్ టెక్నీషియన్ , (6) మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్ అడ్మిషన్ కొరకు ఈ దిగువ తెలిపిన వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ ఐటిఐ ఆలేరులో సంప్రదించి సీటు పొందగలరు. %షవఎ ంట్వ:ష్ట్రజూం/ /ఊట్.వశ్రీఖఅస్త్రఖఇఖ.స్త్రశీజ.ఱఅ% మీ విశ్వసనీయ హరికృష్ణ ప్రిన్సిపల్ , కన్వీనర్ ప్రభుత్వ ఐటిఐ ఆలేరు ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9866843920 సంప్రదించగలరనిహొతెలిపారు.

# సామాజిక సేవలో డాక్టరేట్ సాధించిన నర్ల సురేష్ అభినందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మల్కాజిగిరి జిల్లా జూలై 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మచ్చ బొల్లారం కేంద్రంగా పనిచేస్తున్న సురేష్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్ తన అచంచలమైన సేవా కార్యక్రమాలతో అందరి మన్ననలు పొందుతూ గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు.తమిళనాడులోని హొసూర్ నగరంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ మరియు రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్తంగా ఈ గౌరవాన్ని సురేష్కు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సురేష్కు డాక్టరేట్ సర్టిఫికెట్తో పాటు ప్రశంసా పత్రాన్ని కూడా అందజేశారు.గత 25 సంవత్సరాలుగా అల్వాల్ సర్కిల్లో సామాజిక, రాజకీయ రంగాల్లో నిరంతర సేవలు అందిస్తున్న సురేష్.ముఖ్యంగా పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు.ఆయన సేవలను గుర్తిస్తూ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.ఈ గౌరవం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రోత్సాహకరంగా ఉంటుందని సురేష్ తెలిపారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందనలు ఈ సందర్భంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నర్ల సురేష్ను అభినందించి సన్మానించారు.సామాజిక సేవలో నిరంతర కృషి చేస్తున్న సురేష్ ఈ డాక్టరేట్ పొందడం ఎంతో గర్వకారణం. భవిష్యత్లో కూడా ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలి" అని ఎమ్మెల్యే అన్నారు.నర్ల సురేష్ మాట్లాడుతూ.ప్రజల అభ్యున్నతి కోసం చేస్తున్న నా కృషిని గుర్తించి ఈ గౌరవం అందించినందుకు చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో సురేష్ సేవా సమితి మరింత పటిష్టంగా సామాజిక కార్యక్రమాలను చేపడుతుంది" అని నర్లహొసురేష్హొఅన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం ౹ విరూపాక శ్రీనివాస్ రెడ్డి



**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలన...**

**గజ్వేల్ జూలై 28 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సాధ్యమని, నిరుపేదలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముందు వరుసలో ఉందని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రతీ కార్యకర్త పనిచేసి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేసి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ఇలాంటి ప్రచారాలకు పాల్పడుతున్నారని, మరొకసారి మా నాయకుడు అయినటువంటి నర్సారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, మాజీ ఎంపీటీసీ రవీందర్, బొప్పాయి పల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ ఉపేందర్, తదితరులుహొహొపాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో స్వామివారి కళ్యాణం



**-శ్రావణమాసం మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు...**

**గజ్వేల్ జూలై 28 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాస చార్యులు మాట్లాడుతూ కలియుగ వైకుంఠ వాసుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో అందరూ బాగుండాలని శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కళ్యాణం లో కూర్చునే జంటలు ఆలయ కమిటీని సంప్రదించవచ్చు అని, శ్రావణమాసంలో స్వామివారిని పూజిస్తే పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా భక్తులు స్వామివారి కళ్యాణం నిర్వహించి స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు, శ్రావణమాసం నెల రోజులు ప్రతిరోజు స్వామి వారి కళ్యాణం ఉంటుందనిహొఅన్నారు

# దుబ్బాక అభివృద్దే నా లక్ష్యం..



**-నియోజవర్గంలో 100 కిలోమీటర్ల రోడ్డు పనులకు నిధులు మంజూరు...**

**-సమీక్ష సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు..**

**దుబ్బాక 28(మనవార్త ప్రతినిధి బి.భూషణంగౌడ్ )** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.. లి వర్షాకాలంలో రోడ్లు గుంతల మయం కావడంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు.. లి ప్రభుత్వం నుండి దుబ్బాక నియోజకవర్గం లో పంచాయతీరాజ్ ద్వారా 81 కిమీ, ఆర్ అండ్ బి శాఖ ద్వారా 22 కిమీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు..లి దుబ్బాక నియోజవర్గంలోని పోతిరెడ్డి పేట-కల్వకుంట్ల తాళ్లపల్లి రోడ్డుకు 2.90, పిడబ్ల్యుడి రోడ్డు నుండి మారెమ్మ దేవాలయం రోడ్డుకు 1.90, బల్వాంతాపూర్ నర్లేన్ గడ్డ, పద్మశాలి వాడ రోడ్డు కు 4.0, రామక్కపేట ఛీ కోడ్ రోడ్డు కు 3.0, లచ్చపేట చీకోడ్ రోడ్డుకు 3.40, తొగుట బైపాస్ రోడ్డు 2.17, తుక్కాపూర్ బైపాస్ రోడ్డుకు 1-20, గోవర్ధనగిరి కొండాపూర్ రోడ్డుకు 2-60, కొండాపూర్ బుస్సాపూర్, వరదరాజుపల్లి రోడ్డుకు 3.0, చెప్యాల - మాదన్నపేట రోడ్డు కు 4.41, జప్తి లింగారెడ్డిపల్లి ఎక్స్ రోడ్ - చెప్యాల రోడ్డుకు 3.07, దౌల్తాబాద్ - గొడుగుపల్లి రోడ్డుకు 5.60 మక్కరాజిపేట, తిరుమలపూర్, గొడుగుపల్లి షాపూర్ రోడ్డుకు 7.77, ఇందు ప్రియాల్ - చందాయిపేట రోడ్డుకు 4.27, ముబారస్ పూర్, శౌరిపూర్, మల్లేశం పల్లి రోడ్డుకు 4.20, చౌదరి పాలెం - చిన్న మాసాన్ పల్లి రోడ్డుకు 4.0, గొల్లపల్లి ఇందుప్రియాల్ రోడ్డుకు 2.60, పులిమామిడి బి కొండాపూర్ రోడ్డుకు 3.03,చెందాయిపేట మాసాయిపేట రోడ్డుకు 5.37, పెద్ద శివనూరు - చిన్న శివనూర్ రోడ్డుకు 2.64, చెట్ల తిమ్మాయిపల్లి - నడిమితాండ రోడ్డు 4.50, ఎన్ హెచ్ 7 - చిట్టోజ్ పల్లి రోడ్డుకు 5.40 మొత్తం 81.03కిలోమీటర్ల రోడ్డు పనులకు పథకం లో) నిధులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. లి అలాగే ఆర్ అండ్ బీ ద్వారా సూరంపల్లి - నాచారం రోడ్డుకు 22 కిలోమీటర్ల పనులకు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.. మొండి చింత - బేగంపేట, అందే - తిమ్మాపూర్ రోడ్డుకు కూడా నిధులు మంజూరయ్యేలా చూస్తానని తెలిపారు. లి మల్లన్న సాగర్ నిర్మాణం లో భారీ వాహనాలు వెళ్లడంతో దుబ్బాక నియోజకవర్గం లో రోడ్లు బాగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు.. లి రోడ్ల రిన్యూవల్, కొత్త రోడ్ల ఏర్పాటు పనులు పారదర్శకంగా జరిగేలా చూడాలని ఆయన అధికారులను కోరారు.. లి దుబ్బాక నియోజకవర్గం లో రోడ్ల సమస్యలపై సుధీర్ఘంగా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు..లి కొత్త రోడ్ల మంజూరు గురుంచి పి ఆర్ ఈ ఎన్ సి అశోక్ తో ఎమ్మెల్యే ఫోన్లోహొమాట్లాడారు..

## ప్రాణాంతకంగా మారిన పై ఓవర్ బ్రిడ్జి రోడ్డు



**-మరమత్తులు చేయాలని టిప్పు క్రాంతి సేన డిమాండ్...**

**జహీరాబాద్, జులై 28 (మన వార్త):** జహీరాబాద్ పట్టణం నుండి వయా రాంనగర్, తాండూర్ వైపు ఉన్న పై ఓవర్ బ్రిడ్జి రెండు వైపులా ఉన్న రోడ్డు కు వెంటనే మరమత్తులు చేయాలని టిప్పు క్రాంతి సేన జహీరాబాద్ నాయకులు డిమాండ్ చేశారు. పై ఓవర్ బ్రిడ్జి సైడ్ గ్రిల్స్ ధ్వంసం కావడం తో పాటు, బ్రిడ్జి కి రెండు వైపులా రోడ్డు పూర్తిగా గుంతలు పడి ధ్వంసం కావడంతో వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు గాయాల పాలవుతున్నారని అన్నారు. పట్టణం లోని రాంనగర్, డ్రైవర్ కాలని, గాంధీ నగర్ తో పాటు శేఖపూర్, మల్చల్మా, గొడిగార్ పల్లి, జహీరాబాద్ నియోజకవర్గం లోని అనేక గ్రామాల ప్రజలు, కర్నాటక కుంచారం, రంగారెడ్డి జిల్లా తాండూర్ కు ప్రతి రోజు వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, బస్సులు తిరుగుతుంటాయి. బ్రిడ్జి వద్ద రోడ్డు ధ్వంసం కావడంతో రోజుకు వందల సంఖ్యలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాహనాలు ధ్వంసం కావడంతో పాటు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని టిప్పు క్రాంతి సేన నాయకులు డాక్టర్ జాన్ నిస్సార్, అయ్యూబ్ ఖాన్, యూసుఫ్ షరీఫ్, అహ్మద్, హస్సేన్ వాపోయారు. వర్షం పడిన నీరు ధ్వంస మైన రోడ్డు గుంతల్లో నిలువడంతో, దారి తెలియక ప్రాణాంతక ప్రమాదాలు జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రతి రోజు తీవ్ర రద్దీతో తో ఉండే ఈ రోడ్డుకు వెంటనే మరమత్తులు చేసి ప్రజలను ప్రమాదాల భారీ నుండి కాపాడాలని అధికారులనుహొకోరారు.

## పార్టీలోకి భారీ చేరికలు



**కొడిమ్యాల:జులై 28 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో సోమవారం రోజున కాంగ్రెస్,బిజెపి,బీఎస్పీ, పార్టీలకు చెందిన నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,బల్కం మల్లేశం, సురుగు శ్రీనివాస్, ఎల గుర్తు రవీందర్, రాజేశం, నేరెళ్ల మహేష్, మల్లీశ్వరి,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,మాజీ డైరెక్టర్లు చేరగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గార్లు పార్టీలోకి చేరిన వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత, మాజీ జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పునుగుటి కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ తో పాటు తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరు స్వామి,అనుబంధ సంఘాల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, అంకం రాజేశం,లాగల రాజేశం , లింగాగౌడ్,రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, రాచకొండ చంద్రమోహన్,రొడ్డ శరత్ బండపల్లి అంజన్ కుమార్, తాజా మాజీ సర్పంచులు అన్ని గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలోహొపాల్గొన్నారు..

## పెండింగ్లో వున్న జీతాలు వెంటనే చెల్లించాలి.....



**-ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం...**

**నిజాంపేట్, జూలై 28,(మన వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు సమస్యల పై ఏఐటీయూసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశీ యాదయ్య ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాభీర్ అలీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమా మహేష్ రావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో కార్మికులకు సరిఅయిన సమయంలో జీతాలు రావటం లేదు. కొంత నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు, బ్యాంకు అధికారులకు సమన్వయ లోపం ఉంది. కనుక వెంటనే నిజాంపేట్ మున్సిపల్ కార్మికులు జీతాలు చెలించాలని, నిజాంపేట్ మున్సిపల్ లో పని చేసే పేద, ఇల్లు లేని వారికి డబుల్ బెదురూమ్ కేటాయించాలని, నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు సబ్బులు, నూనె డబ్బులు, గ్లోజులు, రెన్ కోట్లు ఇతర సామాన్లుతో కూడిన కిట్ అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.స్వామి, వి.శ్రీనివాస్, నర్సింహా రెడ్డి తదితరులుహొపాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన కారు ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు...





**చిన్న శంకరంపేట జూలై 28 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా మెదక్ చేగుంట రహదారిపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది, మెదక్ నుండి చేగుంట వెళ్తున్న ఎర్టిగా కారు రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఘటనలో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి గాయాల పాలైన వారిని పోలీసులు మెదక్ ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం 108 అంబులెన్స్ లో తరలించారు మృతుడు చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కర్రే జశ్వంత్ (18) మృతి చెందగా రుద్రారం గ్రామానికి చెందిన చాకలి రాము, వెల్దుర్తి మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన మత్తడి రమేష్ లకు గాయాల కావడంతో ఆసుపత్రికి తరలించారు, మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణహొగౌడ్హొతెలిపారు,

## అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.....



**కుత్బుల్లాపూర్, జూలై 28,(మన వార్త ప్రతినిధి రాజు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ,జాలిం పవన్,యండి బషీరుద్దీన్,నక్క సురేష్ బాబు,కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద 5 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయంపేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులుహొపాల్గొన్నారు.

## భక్తుల ప్రాణాలు కాపాడాలి వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించాలి..



**-విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి గడప కిషోర్ రావు డిమాండ్...**

**వేములవాడ , జూలై 28 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత ఆలయ పరిసరాల్లో పాములు తరచుగా సంచరిస్తున్నాయి. భీమేశ్వరాలయం, పార్వతిపురం, భీమేశ్వర సదన్, లడ్డు కౌంటర్, పి.ఆర్.ఓ. కార్యాలయం, గోశాల వద్ద పాములు కనిపిస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి గడప కిషోర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భక్తులు, ఆలయ సిబ్బంది ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా ఆలయ ప్రాంగణంలో పాములు సంచరిస్తున్న వీడియోలు, ఫోటోలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని దీనివల్ల భక్తుల్లో ఆందోళన మరింత పెరిగిందన్నారు. వందలాది భక్తులు ప్రతిరోజు ఆలయాన్ని సందర్శిస్తుండగా వారి భద్రతను నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన మండిపడ్డారు. పాముల సమస్యను శాశ్వతంగా నివారించేందుకు ఆలయ అధికారులు వెంటనే పాములను పట్టే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, పాములు సంచరించే ప్రదేశాలను శుభ్రపరచి, వర్షాకాలం కారణంగా ఏర్పడే తడి వాతావరణాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, ఆలయ పరిసర ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పురుగుమందులు చల్లడం, గడ్డి పొదలను తొలగించడం, రాత్రి వేళల్లో సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు కూడా తప్పనిసరిగా చేపట్టాలనిహొడిమాండ్హొచేశారు.

## నయా ఔరంగజేబ్ రేవంత్ ఖాన్" బంజారాహిల్స్ పెద్దమ్మ దేవాలయ కూల్చివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ కార్పొరేటర్లు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణాన్ని ఇటీవల రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేయడాన్ని బీజేపీ కార్పొరేటర్లు తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రాష్ట్రంలో ఖాన్‌గ్రెస్ ప్రభుత్వం హిందువులపై పూర్తి వివక్ష వైఖరిని ప్రదర్శిస్తోంది. వరుసగా హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరత్తనట్లు ప్రవర్తిస్తోంది అని మండిపడ్డారు. బీజేపీ కార్పొరేటర్ల డిమాండ్లు బంజారాహిల్స్ వివాదాస్థల భూమిని మార్కెట్ రేట్‌కి దేవాలయానికి ఇవ్వాలి దీనికి కావాల్సిన పూర్తి వనరులను బీజేపీ సమకూర్చడానికి సిద్ధంగా ఉంది. దేవాలయాలపై దురుసుగా ప్రవర్తించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున నిరసనలు చేసి, రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ప్రైవేట్ వారికి భూమి అమ్ముకునే ప్రభుత్వం, దేవాలయం కోసం ఎందుకు ఇవ్వడం లేదు?" అని కార్పొరేటర్లు ప్రశ్నించారు. పాల్గొన్న నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్, శ్రీవాణి, మహేందర్ తదితరులుహొపాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం 133వ డివిజన్ సమస్యలపై జోన్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్



**మల్కాజ్గిరి జిల్లా జూలై 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జోన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం మచ్చబొల్లారం 133వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ రాజ్ జేతేందర్ నాథ్ జోన్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ ని కలిసారు. జోన్ కమిషనర్‌తో చర్చించిన అంశాలుడివిజన్‌లో ఇంటర్నల్ రోడ్లకు అనుమతి ఓపెన్ డ్రైన్లు పార్కులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అభ్యర్థన. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నీటి నిల్వ ప్రాంతాల తొలగింపు. డ్యామేజ్ అయిన ముఖ్య రహదారుల మరమ్మతులు చేపట్టాలని వినతి. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఒక ఫార్మల్ రిప్రెజెంటేషన్ సమర్పించగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిప్యూటీ కమిషనర్‌తో సమావేశం కార్పొరేటర్ అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కూడా కలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఓపెన్ నాళాల సమస్యలు గురించి చర్చించారు. అనేక నాళాలు నిండిపోవడం, ఉప్పొంగిపోవడం వల్ల రోడ్లపై డ్రైనేజీ నీరు పొంగిపోతోందని తెలిపారు. రైల్వే ప్రాంతాల నుండి వచ్చిన చెట్టు కొమ్మలు నాళాల్లో పడిపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోతుందనీ, సమస్య మరింత తీవ్రం అవుతోందని చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా నాళాల శుభ్రపరచడం, వ్యర్థాలను తొలగించడం తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనం కోసం కృషి ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా అన్ని సమస్యలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని నమ్మకం ఉంది అని కార్పొరేటర్ రాజ్ జేతేందర్హొనాథ్హొతెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు చివర అవకాశం



**గంభీరావుపేట. జూలై 28 మన వార్త ప్రతినిధి**

ఉన్నత విద్యా మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే దోస్త్ ( డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ ) చివరి అవకాశం గా మరో షెడ్యూల్డ్ ప్రకటించిందని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గంభీరావుపేట ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీమతి. వి. విజయలక్ష్మి తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత కలిగి డిగ్రీలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులకు చివరి అవకాశం కల్పిస్తున్నారని ఈరోజు నుండి ఈ నెల 31 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వచ్చే నెల మూడో తారీఖున సీట్ల భర్తీ ఉంటుందని, ఆరో తారీకు వరకు కళాశాలలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రంలో సంప్రదించగలరని పేర్కొన్నారు. కళాశాల సహాయక కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కొరకు విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ వారి మొబైల్ నెంబర్ ఆధార్ కార్డు నెంబర్ తో అనుసంధానం చేసుకొని ఉండాలని, దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదో తరగతి మెమో, ఇంటర్ రెండవ సంవత్సర హాల్ టికెట్ నెంబర్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం 01- 4 -2025 తేదీ తర్వాత తీసుకొని ఉండాలని, పాస్పోర్ట్ సైజ్ ఫోటో వెంట తీసుకొని రావాలని ప్రిన్సిపాల్హొహొతెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలిన



**గంభీరావుపేట జూలై 28 మన వార్త ప్రతినిధి...** గంభీరావుపేట మండలంలోవ్యవసాయ మార్కెట్ నూతన భవనం నిర్మాణానికి స్థలంను పరిశీలించిన తహశీల్దార్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమిరిశెట్టి తిరుపతి గంభీరావుపేట:- జూన్ 28 2025 సోమవారం. గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సంఘంకు నూతన భావన నిర్మాణం చేయుటకు కాకుల గుట్టకు గత పాలక వర్గం ఆధ్వర్యంలో 5 ఎకరాల భూమిని నిర్ణయించడం జరిగింది, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్ణయంలో భాగంగా ఈ రోజు మండల తహశీల్దార్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమిరిశెట్టి తిరుపతి కాకుల గుట్టకు వెళ్లి అట్టి భూమిని పరిశీలించడం జరిగింది, కానీ ఇట్టి భూమి మండల కేంద్రానికి దూరంగా ఉండి,పూర్తిగా బండరాళ్లతో కూడుకొని ఉండడమే కాకుండా పొలాల మధ్య దారి కూడా సరైనట్లుగా లేక అక్కడ రక్షణ లేని విదంగా అనుకూలంగా లేనట్లు గ్రహిస్తు ఉన్న ఈ పరిస్థితిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు,మండల కేంద్రానికి చుట్టు సమీపంలో అందుబాటులో గల భూములను అనువైన సౌకర్య వంతమైన భూమిని పరిశీలించి,అట్టి భూమిని ఇప్పించి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భావన నిర్మాణానికి సహకరించుటకు మావంతు ప్రయత్నంను అందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లుతామన్నారు,అనువైన వేరే స్థలం పరిశీలించి అనుమతిని ఇస్తే త్వరలోనే మా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం అద్వర్యంలో నూతన భవన నిర్మాణం చేపడుతామని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు కోమిరిశెట్టి విజయలక్ష్మి తిరుపతి సోషల్ మీడియాకు తెలుపడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి రెడ్డి, కోమిరిశెట్టి తిరుపతి,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పూజం భూమరాజు,రెవెన్యూ అధికారి( ఆర్ఏసత్యం, మార్కెట్ కమిటీ ఏవోమధు పాల్గొనడంహౌజరిగింది.

## రామాలయంలో గోదేవి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు



**గంభీరావుపేట. జూలై 28 మన వార్త ప్రతినిధి..** 150 స్టీల్ బిందలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ట్రస్ట్ ద్వారా స్థానికులకు అందజేతరాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయం ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మొదటి సోమవారం రోజున జరిగే గోదేవి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అదే తరహాలో ఈ ఏడాది ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తండ్రి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మదన్ మోహన్ రావు ట్రస్ట్ ద్వారా 150 స్టీల్ బిందెలను స్థానిక ప్రజలకు వితరణగాహౌఅందజేశారు

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి..



**గంభీరావుపేట. జూలై 28 మన వార్త ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల జిల్లా సమస్త మాదిగల ఆధ్వర్యంలో 30 వ తారీఖున జరగబోయే మాదిగల ఆత్మీయ సమ్మేళనం మరియు రాష్ట్రంలో ఉన్న మాదిగ ఎమ్మెల్యేలు మరియు మంత్రుల ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం యొక్క పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది. అలాగే ఈ సభకు గంభీరావుపేట మండలంలోని ప్రతి గ్రామం నుండి మాదిగ కుల బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి మాదిగ ఐక్య వేదిక మండల నాయకులు బరుకుటం తిరుపతి ఇరిగి సందీప్ ఇరిగి పరశురాములు ఎర్రోళ్ల శ్రీహరి బండమీద దేవయ్య శనగరపు శ్రీనివాస్ ప్రవీణ్ రాజు తిరుపతి పురుషోత్తం తదితర నాయకులుహౌపాల్గొన్నారు

## చితంగా వైద్య పరీక్షలు చేయించే పథకాన్ని తీసుకువస్తామని అన్నారు



**-రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం సాయం చేసి ప్రాణం కాపాడండి...**

**-అపన్న హస్తం కోసం మాజీ సర్పంచ్ కుటుంబం ఎదురుచూపు...**

**శంకరపట్నం:జూలై28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి లివర్ (హెపటైటిస్-సమస్యతో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పిన్ రెడ్డి వసంత-నరసింహారెడ్డి దంపతుల కుమారుడు శ్రీకాంత్ రెడ్డి లివర్ సమస్యతో బాధపడుతున్నాడు.వైద్యం కోసం పది లక్షల రూపాయలు అవసరమవుతుండగా అంత పెద్ద మొత్తంలో బరించలేని స్థితిలో మాజీ సర్పంచ్ కుటుంబం ఉంది.దాతలు ముందుకు వచ్చి తమ బిడ్డ ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.దాతలు ఫోన్ పే,గూగుల్ పే 9949042639 కి సహాయం అందించాలనిహౌకోరుతున్నారు.ర్యక్రమాలు చేపట్టిందని రేవంత్ రెడ్డి చెప్పారు. సివిల్స్‌కి ఎంపికైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రైతులకు రూ. 2 లక్షలలోపు రుణాలు మాఫీ చేశామని అన్నారు.

# పైసలిస్తేనే పనులు...



**-అధికారుల తీరుపై ప్రజల ఇబ్బందులు....**

**-బీసీ పొలిటికల్ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు...**

**దేవరకద్ర,జులై28(మన వార్త ప్రతినిధి)** తహసిల్దార్ కార్యాలయంలో పైసలు ఇస్తేనే పనులు జరుగుతున్నాయని బీసి పొలిటికల్ జేఏసీ మండలాధ్యక్షుడు మహేందర్ నాయుడు ఆరోపించారు.వనపర్తి జిల్లా మదనాపురం మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు తాసిల్దార్ జేకె మోహన్ కు ఫిర్యాదు చేసి మాట్లాడారు.కార్యాలయం ముఖ్యఅధికారి తాసిల్దారే సమయపాలన పాటించకుండా విధులకు భంగం కలిగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నట్లు సూచించారు.కేవలం రాజకీయ నాయకుల కోసమే కార్యాలయాన్ని నడిపిస్తున్నట్లు వారికి పది నిమిషాల్లో పనులు చేపడుతూ సామాన్య ప్రజల సమస్యలను తుంగలో తొక్కినట్లు వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు.నెల తిరిగేసరికి ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న అధికారులు సమయానికి విధుల్లోకి రాకుండా మండల ప్రజల వినతులను కొందరు అధికారులు పక్కన పెడుతున్నారన్నారు.ప్రజలకు ఇబ్బందులు పెట్టకుండా పరిష్కార మార్గంలో నడిచే అధికారులకు తోడుంటామని,అవినీతి చేసే అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని హెచ్చరించారు.అధికారులు ఇప్పటికైనా సమయపాలన పాటిస్తూ సామాన్య జనాలకు భారం కాకుండా వారి సమస్యలను పరిష్కరించాలనిహౌవెల్లడించారు.

# అజోల్ల మొక్కతో ఎన్నో అద్భుత ఫలితాలు...

**రామాయంపేట జూలై 28(మన వార్త ప్రతినిధి నరేందర్)** రైతులకు అతి తక్కువ ఖర్చుతో అతి సులువుగా రైతు స్థాయిలో అభివృద్ధి చేయదగు జీవన ఎరువు. అజోల్ల ఇది నీటిమొక్క ఈ మొక్క వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయి ఇది దీని సాగు విధానం మరియు వివిధ పంటల్లో జీవన ఎరువుగా వాడడానికి అతి తక్కువ ఖర్చుతో అందుబాటులో గల జీవన ఎరువు ఈ జీవన ఎరువు వాడకం పై రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుంది అందులో భాగంగా ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ అజోల్ల జీవన ఎరువు ఇది నీటి మొక్క గాలిలోని నత్రజనిని మొక్కలలో నిక్షిప్తం చేసుకొని నేలకు నత్రజనిని అందించడం జరుగుతుంది. ఈ మొక్కలో యొక్క ఆకులో అన బేనా అనే నీలి ఆకుపచ్చ నాచు సహజీవనం చేయడం ద్వారా గాలిలోని నత్రజనిని మొక్కలో మరియు నేలలో స్థిరీకరించడం ద్వారా రైతులకు నత్రజని సంబంధ ఎరువులు ముఖ్యంగా యూరియా వాడకాన్ని 10 నుండి 15 కేజీల వరకు తగ్గించుకునే అవకాశం ఉంది మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా చీడపీడల ప్రభావం ఎక్కువగా ఉంటుంది దీన్ని నివారించాలంటే ప్రత్యమ్నయంగా సహజ పద్ధతిలో నత్రజనిని నేలకు అందించే ఈ అజల్లో మొక్క ఎంతో ఉపయోగపడుతుంది కేవలం రైతులకు జీవన ఎరువుగా వినియోగించడమే కాకుండా పాడి రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది దీనిని దానగా పశువుల మేతలో జత చేసినట్లయితే రైతులకు పశువుల మేతపై పెట్టే ఖర్చును చాలా వరకు తగ్గించుకునే అవకాశం ఉంటుంది అదేవిధంగా పశువుల మేతలో ఈ అజోల్లా మొక్కను కలిపి వేయడం ద్వారా పాలలో వెన్న శాతం పెరిగి పాలకు ఎక్కువ ధర పొంది అధిక ఆదాయం పెరిగే అవకాశం ఉంది అదేవిధంగా కోళ్లకు గొర్రెలకు మేకలకు కూడా దీనిని దానగా వినియోగించుకోవచ్చు రైతులు ఈ అజోల్ల మొక్కను అతి సులువుగా అభివృద్ధి చెందించవచ్చు ముఖ్యంగా ఎకరాకు 1/2 కేజీ అజోల్ల మొక్కలను వరి పంటలో వేసినట్లయితే అతి సులువుగా వ్యాప్తి చెంది ఎకరాకు ఐదు నుంచి పది కేజీల నత్రజని ఎరువులను అందించే అవకాశం ఉంటుందన్నారు, కావున రైతులు వరి పంటలో ఈ అజోల్ల వాడకాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలనీ, అజోల్ల పెంపకానికి ప్రభుత్వం నుండి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందనీ. అజోల్లాను పొలంలో కాకుండా కుండీలలో కూడా పెంచుకొని ప్రవర్తనం చేయవచ్చనీ తెలిపారు, ఈ కుండీల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందనీ మరిన్ని వివరాలకు ఉపాధి హామీ సిబ్బందిని సంప్రదించినట్టయితే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనీహౌఅన్నారు.

## పద్మావతి ఆండాళ్ అమ్మవార్లకు నవ కలశ పంచామృతాభిషేకాలు...



**ఘనంగా ఈవారికి తిరువీధి ఉత్సవ సేవ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ యాదాద్రి తిరుమల పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రావణ మాసం సందర్భంగా పద్మావతి అమ్మవారికి ఆండాళ్ అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత , నవ కలశ పూర్వక పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉదయం 10:30 లకు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7:30 లకు శ్రావణ మాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలుహౌతెలిపారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి నాయకులు



**చిన్న శంకరంపేట జులై 28 (మన వార్త ప్రతినిధి నరేందర్)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ రఘునందన్ రావు హామీ మేరకు చేగుంట రైల్వే గేట్ వద్ద ఆర్ఓబి నిర్మాణానికి 45 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని చిన్న శంకర్ మండల బిజెపి అధ్యక్షులు పట్లూరి పోగుల రాజు అన్నారు, చేగుంట రైల్వే గేట్ వద్ద ఆర్ఓబి నిర్మాణానికి 45 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా ఉన్న సమస్యను మెదక్ ఎంపీగా గెలుపొందిన రఘునందన్ రావు ఎంపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి తో మాట్లాడి చేగుంట రైల్వే గేట్ వద్ద ఆర్ఓబి మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఆకుల రాజు, తాళ్ల శివశంకర్, యాచం వెంకన్న, ఉపేందర్, రమేష్, నర్సింలు, చంద్రమౌళి, రాంప్రసాద్, సతీష్, మహేష్, రాజు, మహిళా మోర్చా నాయకురాలు మంజుల, తదితరులుహౌపాల్గొన్నారు

## వైభవంగా గోదా రంగనాథ స్వామి రథోత్సవం



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 28 :** శ్రీరంగాపురం మండల కేంద్రంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా గోదాదేవి రంగనాథ స్వామి రథోత్సవం నిర్వహించడం జరిగిందని అర్చకులు కన్నయాచార్యులు తెలిపారు.గోదాదేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు కళ్యాణ నిర్వహించి,రెండవ రోజు రథోత్సవం నిర్వహించడం జరిగిందని,ఈ రథోత్సవానికి భక్తులతో పాటు పాఠశాల విద్యార్థులు విచ్చేసి ఆహ్లాదకర వాతావరణంలో రథోత్సవం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.ఈ రథోత్సవ కార్యక్రమంలో అర్చకులు విష్ణు నారాయణాచార్యులు,గోవిందా చార్యులు ఆలయ సిబ్బంది మహేష్,రంగస్వామి,శేఖర్ రాజు,కృష్ణయ్య,గోపాల్ మరియు భక్తులుహౌపాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయండి..




**-వనపర్తి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత...**

**దేవరకద్ర,జూలై 28(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని అజ్జకోల్లు గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి,అందులో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేయాలని గ్రామంలోని యువకులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా కావలి అశోక్ కుమార్ మాట్లాడుతూ..గ్రామంలోని యువత వివిధ క్రీడల వైపు ఆసక్తి చూపుతూ ప్రతిభను కనపరుస్తున్నారని గుర్తు చేశారు.సరైన క్రీడా స్థలం లేకపోవడంతో అవేదన చెందుతున్నారని వివరించారు.అధికారులు చొరవ చూపి యువత క్రీడాబివృద్ధికి ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ యువకులు రుద్రచారి,వాకిటి రమేష్, అశోక్ గౌడ్, పిట్టల అశోక్, కావలి అశోక్ కుమార్, హరీష్, హరీష్ రెడ్డి తదితరులుహాపాల్గొన్నారు.

# ఎదిరె దేవయ్య (ఫైల్)



**-గుండెపోటుతో గౌడ సంఘం మాజీ అధ్యక్షుని మృతి ....**

**వేములవాడ జులై 28 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని కొనయపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు ఎదిరె దేవయ్య (75) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతుడు ఎదిరె దేవయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం గౌడ సంఘం అధ్యక్షునిగా కొనసాగుతూ గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలందించారు. కోనాయిపల్లి గ్రామపంచాయతీ ఉన్న సందర్భంలో వార్డు సభ్యులుగా ప్రజలకు సేవలు అందించారు. దేవయ్య సేవలను గుర్తు చేసుకొని గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడు దేవయ్యకు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. దేవయ్య మరణ వార్త తెలుసుకున్న వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గౌడ సంఘం నాయకులుజర్నలిస్టులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం జరిగిన అంత్యక్రియల్లో పెద్ద సంఖ్యలో కొనాయిపల్లి గ్రామ ప్రజలు, మృతుని బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవయ్యకు అంతిమ వీడ్కోలుహాపలికారు.

# మానవత్వం చాటుకున్న బండ వేణు మిత్ర బృందం



**వేములవాడ జులై 28 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ:నిరుపేద కుటుంబానికి చెందిన రామిని వరలక్ష్మి కి బండ వేణు మిత్ర బృందం తరుపున 25 కేజీల రైస్ బ్యాగ్ ను మరియు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది రామిని వరలక్ష్మి యొక్క పరిస్థితి చూసి బండ వేణు మిత్రబృందం చలించి ఆమె కుటుంబానికి సహాయం చేయాలని అనిపించి బండ వేణు వారి మిత్రబృందం అందరు కలిసి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇలాగే ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని బండవేణు మిత్ర బృందం తెలియజేశారు ఈ సేవా కార్యక్రమంలో బండ వేణు, సింహాచలం హరీష్, చేకుర్తి నవీన్, కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్,టీ గ్యారేజ్ ప్రవీణ్, మామిడి రాములు, కట్కమ్ అనిల్ ,బండవేణు మిత్ర బృందం తదితరులుహాపాల్గొన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**లిజులై 28 మన వార్త ప్రతినిధి**
హైదరాబాదులోని నంది నగర్ కాలనీలో మాజీ మంత్రి బి.ఆర్.ఎస్.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా కేటీఆర్ ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో ఈసారి జరగబోయే ఎంపిటిసి జడ్పిటిసి లో కల్వకుర్తి నియోజకవర్గం ఉనికి చాటాలని అలాగే సర్పంచ్ ఎలక్షన్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం భారీ విజయాలు సాధించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ప్రజల్లో చైతన్యం తెచ్చి కల్వకుర్తి నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో బిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచే విధంగా చూడాలని కేటీఆర్ కొన్ని సూచనలు సలహాలు ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేయడం జరిగింది. గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గంలోనే కాకుండా నాగర్ కర్నూల్ జిల్లా వరకు తను ప్రజల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను వారికి తెలియజేసి వారిలో చైతన్యం తెచ్చి బిఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధించే దిశగా పాటుపడతాననిహాఆయనహాఅన్నారు.

## తెలంగాణ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్

## గోల్డ్ మెడల్స్ సాధించిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థి ఉప్పుల పవన్ రాజ్



**వేములవాడ జూలై 28 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ: కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ సన్ అఫ్ ఉప్పుల దేవరాజ్ కు హైదరాబాద్ లోని మేడ్చల్ లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్2025 లో నిర్వహించిన కరాటే పోటీల్లో గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్, రెండు గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది ఈ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ని సినిమా హీరో సుమన్ చేతులు మీదుగా అందుకోవడం జరిగింది మా పాఠశాలలో చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ కు కరాటే లో గోల్డ్ మెడల్స్ సాధించడం మాకు ఎంతో సంతోషంగాఉందిఅనికరస్పాండెంట్ నరాల దేవేందర్ తెలియజేశారు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా ఉప్పుల పవన్ రాజును అభినందించారుఅలాగే కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్ విద్యార్థులు పవన్ రాజునుహాఅభినందించారు

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టండి



**-హాస్టల్స్ లో ఆహారం, తాగునీరు, పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలి...**

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**-ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు తహసీల్దార్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం...**

**హనుమకొండ జూలై 28(మనవార్త ప్రతినిధి):**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులు,పలువురు తహసీల్దార్లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలు 283 వినతులను అందజేశారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు,హాస్టల్స్ తనిఖీ, పర్యవేక్షణ,తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఇటీవలి వరకూ హాస్టల్స్ తనిఖీ చేసినప్పుడు అక్కడ గుర్తించిన అంశాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణకు తమకు కేటాయించిన హాస్టల్స్ కు తనిఖీ కి వెళ్ళినప్పుడు బేసిక్ చెక్ లిస్టు ప్రకారం వసతులు ఉన్నాయా లేదా అనేది జిల్లా అధికారులు తనిఖీ చేయాలన్నారు.ఇప్పటి వరకూ తనిఖీ చేయగా ఆయా హాస్టల్స్ లో ఏయే అంశాలను,సమస్యలను గుర్తించారని వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలువురు తహసీల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. హాస్టల్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, తాజా కూరగాయలు వండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి హాస్టల్ నుండి చెత్త తరలింపు జరగాలన్నారు.తప్పనిసరిగా డ్రై డే (శుక్రవారం)కార్యకలాపాలు అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని అన్నారు.గతేడాది ఇబ్బందులు ఏర్పడిన ప్రాంతాలను సందర్శించాలని సూచించారు. హాస్టల్స్ లో ఫుడ్,వాటర్ సప్లై బాగుందా లేదా అనేది తప్పనిసరిగా అధికారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల పరిధిలోని గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు,తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి ని పరిశీలించి ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో వినతులను సమర్పించేందుకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందుకు తగిన ఏర్పాట్లను చేశారు. ప్రజావాణి దరఖాస్తు సమర్పించిన వారికి రిసిప్ట్ ను ఆలస్యం లేకుండా అందించేందుకు అదనపు సిబ్బందిని నియమించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సాఫీగా వినతులను సమర్పించే విధంగా సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్,డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్లుహాపాల్గొన్నారు.

# కాజీపేట మినీ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి



**కాజీపేట్ జూలై 28(మనవార్త ప్రతినిధి):**కాజీపేట కూరగాయల మార్కెట్ లోనే కూరగాయల వ్యాపారం చేయాలని లేకుంటే ప్రజలకు బాటసారులకు రోడ్డుపైన ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిని పురస్కరించుకొని బిజెపి సీనియర్ నాయకుడు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులచే కాజీపేట మున్సిపల్ కార్పొరేషన్ ను ముట్టడించారు. రహదారులపై కూరగాయల వ్యాపారస్తుల దుకాణాలను తొలగిస్తానని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పదిహేను రోజుల క్రితం మాట చెప్పారని కిందు స్థాయి ప్రభుత్వ అధికారులు కమిషనర్ మాట వినకపోవడం వలన వ్యాపారస్తులు ఆగ్రహించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టదించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ అధ్యక్షులు బిక్షపతి, నర్సింగ్ గౌడ్,భగవాన్ ఉపాధ్యాయ,కొమరమ్మ,కళా లక్ష్మి, భూలక్ష్మి,రాజేశ్వరి, వెంకటమ్మ ,జయమ్మ,సుజాత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ముట్టడిస్తున్న వ్యాపారస్తులను, రాజకీయవేత్తలను కాజీపేట పోలీసులు ప్రజా సేవలకు ఇబ్బంది కలగకుండా అక్కడి నుంచిహాపంపించిహావేశారు.

# సోమిడి పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్



**హనుమకొండ జులై 28(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సోమవారం ఉదయం సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతమందిని పరీక్షించారు,ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసిన వివరాలను అలాగే ఈ ఔషధీ పోర్టల్ లో నమోదు చేసిన మందుల వివరాలను , సెంట్రల్ మెడికల్ స్టోర్ నుంచి అందుకున్న మందుల వివరాలను, ఇష్యూ చేసిన వివరాలను అలాగే స్టోర్ లో ఉన్న మందులను పరిశీలించారు.టీబీ ముక్త్ అభియాన్ లో ఎంత మందిని పరీక్షించారు,ఏ ఏ హై రిస్క్ గ్రూపుల వారిని పరీక్షించారు, వారి వివరాల నమోదు.పిహెచ్సి లో నమోదు చేసి న గర్భిణీ ల వివరాలు,వారికి ఇచ్చినటువంటి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల వివరాలు,తీవ్ర రక్తహీనతతో ఉన్నవారికి ఐరన్ సూక్రోస్ ఇంజక్షన్ ఇచ్చిన వివరాలు, ఎన్ సి డి లో బిపీ,షుగర్ నిర్ధారణ మరియు మందుల పంపిణీ,పేషంట్ బుక్లెట్ లో నమోదు చేస్తున్న ఫాలో అప్ వివరాలను పరిశీలించారు.టీబీ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలన్నారు.ఏఎన్ఎం మరియు ఆశలు క్షేత్రస్థాయిలో వారు చేసేటువంటి కార్యక్రమాలు,ఆన్లైన్లో నమోదు చేస్తున్న వివరాలు,అలాగే రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.నమోదైనటువంటి గర్భిణీ స్త్రీలకు ఏ సేవలు అందిస్తున్నారు,అలాగే ప్రసవానంతర సేవలను ఏ విధంగా అందిస్తున్నారు,వాటికి సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో తెలుసుకున్నారు.సమయపాలన ,రికార్డుల నిర్వహణ, ఆన్లైన్ నమోదులో లోపాలపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎ.అప్పయ్య, డాక్టర్ అనిత ,డెమో వి అశోక్ రెడ్డి , వైద్య సిబ్బందిహాపాల్గొన్నారు

## మావోయిస్టు వారోత్సవాలు టూ టౌన్ పోలీస్ విస్తృత తనిఖీలు



**-ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ ప్రతాప్ సిబ్బంది తనిఖీలు...**
**-ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు...**
**పద్ధతి కోసం జిల్లా జూలై 28 (మనవార్త ప్రతినిధి)**

**చుంచుపల్లి జూలై 28( ):** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ సూచనలతో 2 టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీసులు నేషనల్ హైవే రుద్రంపూర్ పార్క్ వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. మావోయిస్టు వారోత్సవాలు జూలై 28 సోమవారం నుండి ఆగస్టు 3 వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా టూ టౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ బస్సులు తనిఖీలు చేస్తూ బస్సులోని ప్రయాణికులను ఆధార్ కార్డులు చూస్తూ వారు ఎక్కడ నుండి ఎక్కడికి ప్రయాణం చేస్తున్నారు ఎందుకు ప్రయాణం చేస్తున్నారో విచారిస్తూ అనుమానం ఉన్న వ్యక్తులను పూర్తిగా వారి సమాచారాన్ని సేకరించి పంపించడం జరుగుతుంది. టూ టౌన్ సిఐ ప్రతాప్ ప్రతి బస్సును కారు ఆటో లారీలను స్వయంగా దగ్గరుండి తనిఖీలు నిర్వహిస్తూ వారి సమాచారాన్ని సేకరించి సరన పత్రాలు చూపించిన వారిని పంపిస్తూ పలువురికి తగిన సూచనలు చేస్తున్న టూ టౌన్ సీఐ ప్రతాప్. ఈ తనిఖీలలో టూ టౌన్ ఎస్ఐలు కిశోర్ కుమార్, ఎం .మనీషా ఏఎస్ఐలు జాన్సీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు బుచ్చి రాములు వీరస్వామి గఫూర్ వజ్జా వెంకటేశ్వర్లు ఓ ఎస్ డి స్పెషల్ పార్టీ టూ టౌన్ పోలీస్ సిబ్బందిహాపాల్గొన్నారు

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులుగా నరేష్



**వరంగల్ జూలై 28(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ అధ్యక్షులుగా గోదావరిఖని కి చెందిన పోలవేణి నరేష్ గారిని నియమించిన తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్. వరంగల్ లో జరిగిన బీసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియమించినట్లు నాయిని భరత్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు బీసీల హక్కుల పోరాటాల కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు ఈ పదవి రావడానికి సహకరించిన బీసీ నాయకులు అందరికీ ధన్యవాదాలుహాతెలియజేశారు.

## కరీంనగర్ పట్టణం లో నాగార్జున మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవం..




**-లిప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు...**
**కరీంనగర్, జూలై 29 (మన వార్త ప్రతినిధి):**

పార్లర్ ద్వారా నిరుద్యో గులకు ఉపాధి అవకాశం కలిపించే విషయంలో ,నాగార్జున మిల్క్ డైరీ యాజమాన్యం ను అభినందించారు. అందరికీ అందుబాటులో నాగార్జున డైరీ పాల ఉత్పత్తులు ,నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా నాగార్జున మిల్క్ డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని,వినియోగ దారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని నాగార్జున మిల్క్ డెయిరీ ఎం డి పుల్లూరి ప్రభాకర్ రావు తెలిపారు. ఇందులో పార్లర్ యజమాని నల్లగొండ సత్తయ్య మరియు మార్కెటింగ్ విభాగం నుండీ నాగార్జున మిల్క్ డైరీ సేల్స్ మేనేజర్ పరుశురాం, మార్కెటింగ్ సిబ్బంది సుమన్ నేత, రాచకొండ అనిల్, శేఖర్, వంశీ, మాజీ కార్పొరేటర్ బుచ్చిరెడ్డి,రిటైడ్ ఉపాధ్యాయులు నేరెళ్ల దేవయ్య ,నాగార్జున మిల్క్ ఎజెంట్లుహాపాల్గొన్నారు.

## మోకాలు లోతు గుంతలు...



**-లి అధికారుల నిర్లక్ష్యం...**
**-వాహనదారులకు ప్రాణసంకటం...**
**-లి గుంతలమయమైన ప్రధాన రోడ్డు...**
**జమ్మికుంట, జులై 28( మన వార్త ప్రతినిధి):**

ప్రధాన రహదారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది.జమ్మికుంట నుండి హుజూరాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారి రైల్వే వంతెన పై,వంతెన చివర బిటి రోడ్డు దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు గా తయారై ప్రమాదకరంగా మారింది.రాత్రివేళల్లో వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులు.ప్రణ నష్టం జరిగితే ఎవ్వరు బాధ్యులని ప్రజలు,వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణ నష్టం జరగక ముందే అధికారులు స్పందించి గుంతలు పూడ్చి శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు, ప్రజలుహాకోరుతున్నారు.

## చీకట్లో ప్రయాణం ప్రమాదకరంగా మారిన మొదటి బైపాస్ పెద్దమ్మ తల్లి రోడ్డు



**వేములవాడ జూలై 28 (మన వార్త ప్రతినిధి )**

వేములవాడ లోని మొదటి బైపాస్ పెద్దమ్మతల్లి రోడ్డు నుండి సాయి రక్ష గెస్ట్ హౌస్ వరకు విద్యుత్ దీపాలు వెలగడం లేదని అక్కడ ఉన్న చెట్లు విద్యుత్ దీపాలకు అడ్డుగా వస్తున్నాయని తద్వారా వెల్తురు రాక రోడ్డు కనబడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బైపాస్ పెద్దమ్మతల్లి రోడ్ నుండి ఉదయం రోజు వాకింగ్ కు ప్రజలు వెళ్తూ ఉంటారు. అక్కడ స్కూల్ మరియు డి.ఎస్.పి ఆఫీస్ ఉండడం వలన ప్రజలు ఉదయం రాత్రి అటువైపు ప్రయాణం చేస్తూ ఉంటారు.ఇలా విద్యుత్ దీపాలు వెలగకపోవడం, విద్యుత్ దీపాలకు చెట్లు అడ్డుగా ఉండడం వలన అనేక ప్రమాదాలుకు గురయ్యే అవకాశం ఉంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు దీనిపై స్పందించి విద్యుత్ దీపాలు వెలిగేలా, విద్యుత్ దీపాలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని అక్కడి ప్రజలు డిమాండ్హాచేస్తున్నారు.

## ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు...



**-లి సత్య నగర్,విజయపురి కాలనీలో చేపట్టనున్న పనులు...**
**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 28, మనవార్త.**

ఉప్పల్ డివిజన్లోని సత్యానగర్, విజయపురి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.40 లక్షల నిధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్కు నిధులను మంజూరుకు సహకరించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు. ఉప్పల్ డివిజన్లోని సత్యానగర్,విజయపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు అయ్యాయి. సత్యానగర్, విజయపురి కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజిత రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,తుమ్మల దేవిరెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, నత్తల మహేందర్ రెడ్డి,రాజీ రెడ్డి,రాములు,నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,గోవర్ధన్,మోహన్, ప్రవీణ్ కుమార్,మాధవ్ రెడ్డి, సుబ్బారావు, సత్యనగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్,అశోక్ గుప్తా,కుశంగళ సతీష్, కాసోజుసత్యనారాయ, కరుణాకర్, కృష్ణ మోహన్, రజినీకాంత్, కృష్ణ రెడ్డి,కుమార్ తదితరులుహాపాల్గొన్నారు.


## నిరుపేద కుటుంబానికి పిఎంకె ఫౌండేషన్ ఆర్థిక సాయం



**జమ్మికుంట, జులై 28( మన వార్త ప్రతినిధి):**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేవూరి మొగిలి పద్మల కూతురు అనిత ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.నిరుపేదలకు అనాధలకు అండగా ఉంటూ సేవలు అందించడంతోపాటు వైద్య సేవలు అందిస్తున్న పిఎంకె ఫౌండేషన్ ఈ విషయాన్ని తెలుసుకొని వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి భర్త ముత్యం అశోక్ స్వగ్రామమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నాగూర్లపల్లి గ్రామంలో మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తో పాటు తదితరులుహాపాల్గొన్నారు.

## చీకట్లో ప్రయాణం: ప్రమాదకరంగా మారిన మొదటి బైపాస్ పెద్దమ్మ తల్లి రోడ్డు



**వేములవాడ జూలై 28 (మన వార్త ప్రతినిధి )**


వేములవాడ లోని మొదటి బైపాస్ పెద్దమ్మతల్లి రోడ్డు నుండి సాయి రక్ష గెస్ట్ హౌస్ వరకు విద్యుత్ దీపాలు వెలగడం లేదని అక్కడ ఉన్న చెట్లు విద్యుత్ దీపాలకు అడ్డుగా వస్తున్నాయని తద్వారా వెల్తురు రాక రోడ్డు కనబడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బైపాస్ పెద్దమ్మతల్లి రోడ్ నుండి ఉదయం రోజు వాకింగ్ కు ప్రజలు వెళ్తూ ఉంటారు. అక్కడ స్కూల్ మరియు డి.ఎస్.పి ఆఫీస్ ఉండడం వలన ప్రజలు ఉదయం రాత్రి అటువైపు ప్రయాణం చేస్తూ ఉంటారు.ఇలా విద్యుత్ దీపాలు వెలగకపోవడం, విద్యుత్ దీపాలకు చెట్లు అడ్డుగా ఉండడం వలన అనేక ప్రమాదాలుకు గురయ్యే అవకాశం ఉంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు దీనిపై స్పందించి విద్యుత్ దీపాలు వెలిగేలా, విద్యుత్ దీపాలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని అక్కడి ప్రజలు డిమాండ్హాచేస్తున్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**హనుమకొండ జిల్లా జూలై 28(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోనిటేకులగూడెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి.నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ది చేకురడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో పలు అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్డు డ్రైనేజ నిర్మాణ పనులు మరియు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించారు ప్రజల నిత్య జీవితానికి అవసరమైన మౌలిక వసతుల సదుపాయాలను కల్పించడమే మా కాంగ్రెస్ పార్టీ మా రేవంతన్న ధ్యేయం.గ్రామాలలో ఇబ్బంది పడుతున్న రైతుల కోసం పక్క సిసి రోడ్లుమరియు డ్రైనేజి లు నిర్మిస్తున్నాము.అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజి పడేది లేదు.నేరుగా ప్రజలతో మాట్లాడి ప్రజలను సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేపడుతున్నాం.ఈ గ్రామంలో గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ తట్టెడు మట్టి కూడా పోయలేదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిసి రోడ్లుఇందిరమ్మ ఇండ్లు. సన్న బియ్యం గృహలక్ష్మి కింద గ్యాస్ సిలెండర్, కరెంట్ బిల్లులు,ఎకరానికి 500 రూ. చొప్పున రైతులకు బోనస్ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది.రైతును రాజు చేయడమే మా కాంగ్రెస్ పార్టీ మా రేవంతన్న లక్ష్యం.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా గ్రామంలో సర్పంచ్ మరియ ఎం.పి.టి.సి రెండు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అడ్డా టేకులగూడెం గడ్డ మా జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేసారు.లబ్దిదారులు ఎవరైనా ఉంటే ఇంకా 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.అధికారంలోకి వచ్చిన మూడు నెలలో కులగణన సర్వ్ ప్రక్రియ పకడ్బందిగానిర్వహించమని అన్నారు.స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రెండు బిల్లులకు అసంబ్లి లో ఆమోదం తెల్పండం జరిగిందని అన్నారు.కే.టి.ఆర్ మీ చెల్లె జైలులో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ను బిజెపిలో విలీనం చేస్తానని చెప్పింది నువ్వు కాదా బిఆర్ఎస్ పార్టీ 10 ఏండ్ల పాలనలో చేయని అభివృద్ధిని మేము 18 నెలలో చేసాము.అసంపూర్తిగా ఉన్న పూర్తి చేయని పనులను,ప్రాజెక్ట్ లను మా కాంగ్రెస్ ప్రభుత్వం చేసి రైతుకు వెన్నెముకగా నిలిచింది.విద్యార్థులకు కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు ఉనికిచర్లలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు.చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి,వరంగల్ విమానాశ్రయం,మెగా టెక్స్టైల్ పార్క్,భద్రకాళి దేవస్థానం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే అభివృద్ధికి కృషి చేస్తున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందనిహాఅన్నారు.

# టి ఎల్ ఎఫ్ ఆర్ పి సెలెక్షన్లో కుల వివక్ష..





**- న్యాయం కోసం మున్సిపల్ కమిషనర్ కు, మెప్మా అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు...**
**- న్యాయం కోసం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో పిర్యాదు చేసిన భాధితురాలు కొమ్ము లత...**

**కరీంనగర్,జులై 28( మన వార్త ప్రతినిధి):**

భాధిత మహిళా తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలో టి ఎల్ ఎఫ్ ఆర్ పి గా వర్క్ చేసిన మహిళ గత కొన్ని రోజుల క్రితం రాజీనామా చేయడంతో అయొక్క పోస్టు కాలి అవడంతో భర్తీ చేయుట కొరకు గత నెల క్రితం మెప్మా ఆధ్వర్యంలో మహిళా గ్రూపు సభ్యులలో నుండి అర్హులైన మహిళలు అప్లయ్ చేసుకోవాలని ఆర్ పి ల ధ్వారా సమాచారం తెలపడంతో నాతోపాటు మరికొంత మంది మహిళలు అప్లయ్ చేసుకున్నారని, మెప్మా సి ఓ మంజుల మరియు ఏ డి ఏం సి మానస లు జూన్ 20న అప్లయ్ చేసుకున్న మహిళలకు రాత పరీక్ష నిర్వహించారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన మహిళకు కాకుండా అనర్హురాలైన ప్రభుత్వ ఉద్యోగి భార్యకు టి ఎల్ ఎఫ్ ఆర్ పి గా సెలెక్ట్ చేయడంతో మిగతా మహిళలు నిరసన తెలిపి న్యాయం కోసం మీడియాను మరియు స్థానిక ప్రజా ప్రతినిధులను సప్రదించారు, విషయం తెలుసుకున్న ప్రభుత్వ అధికారులు టి ఎల్ ఎఫ్ ఆర్ పి సెలెకషన్లో అవకతవకలు జరిగినాయని భావించి జులై 10న మరొకసారి పరీక్షలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలనీ మెప్మా అధికారులు తిరిగి సి ఓ మంజుల మరియు ఏ డి ఏం సి మానస లకు బాధ్యతలు అప్పగించడంతో హాజరయిన మహిళలకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా గత నెలలో పరీక్షలు రాసిన వారి నుండే అనర్హురాలిని టి ఎల్ ఎఫ్ ఆర్ పి గా సెలెక్ట్ చేసినారని,ఆలా ఎలా చేస్తారు మేడం అర్హతలు ఉన్న నన్ను పక్కన పెట్టి అనర్హురాలైన మహిళకు ఎలా ఇస్తారని బాధిత మహిళ కొమ్ము లత సి ఓ మంజులను అడుగగా నీవు నాపైనే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మీడియాకు పిర్యాదు చేస్తావా అంటూ నన్ను బెదిరిస్తూ నాపైన కక్షగట్టి పైగా నీవు దళితురాలివి కాబట్టే నీకు టి ఎల్ ఎఫ్ ఆర్ పి పోస్ట్ ఇవ్వడం లేదని, అందుకే బి సి మహిళకు ఇచ్చామని తెలిపారని బాధిత మహిళా తెలిపారు,తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కుమరియు మెప్మా అధికారులకు 09/07/2025, 11/07/2025,మరియు 22/07/2025 రోజులలో పిర్యాదు చేశామని.అయినాకాని సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయలేదని, నాకు అన్యాయం చేసిన మెప్మా సి ఓ మంజుల మరియు మెప్మా ఏ డి ఏం సి మానస లపై శాఖ పరమైన చర్యలు తీసుకొని నాకు టి ఎల్ ఫ్ ఆర్ పి పోస్ట్ ఇప్పించి ఆదుకోవాలని భాధితురాలు కొమ్ము లతహాకోరుతున్నారు.

# పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు..!
## కారణాలు ఏంటంటే..!



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు%-%జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ సినిమా ఉత్తరాంధ్ర విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇందులో వచ్చే ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్, భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడనంత విజువల్ ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. 'రంగస్థలం' కంటే ఇది చాలా గొప్పగా ఉంటుందని రామ్‌చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఈ కాంబోలో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇకపోతే, చరణ్ ప్రస్తుతం మరో రెండు మూడు ప్రాజెక్టుల కోసం కథలు వింటున్నట్లు సమాచారం.మొత్తానికి 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు అయితే ఉన్నాయి.

# కింగ్డమ్ ట్రైలర్
## అభిమానులకు పూనకాలు




వాయిదాల మీద వాయిదాలు పడుతూ వచ్చిన విజయ్ దేవరకొండ కింగ్డమ్ చిత్రం మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ తాజాగా తిరుపతిలో ప్రత్యేక ఈవెంట్ సైతం నిర్వహించి ప్రచార కార్యక్రమాలు ప్రారంభించారు. అంతేగాక ట్రైలర్ విడుదల చేసి విజయ్ అభిమానుల్లో, సినిమా ప్రియిలకు మరింత ఉత్సాహం కలిగించారు. అయితే..లీజ్‌కు ముందే ఈ కింగ్డమ్ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో హైప్ క్రియేట్ చేస్తోంది. ఇందుకు ఉదాహరణగా తిరుపతిలో 40 అడుగుల కటౌట్స్, అడ్వాన్స్ బుకింగ్స్ రికార్డు స్థాయిలో స్టార్ట్ కావడం సినిమాపై ఎక్స్పెక్టేషన్స్ ఎక్కడున్నాయో అర్థమవుతోంది. కాగా.. చాలా కాలంగా విజయ్ దేవరకొండ అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన 'కింగ్డమ్' ట్రైలర్ శనివారం రాత్రి విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. ట్రైలర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా యావత్ దేశం నుంచి చాలా మంది రియాక్ట్ అవుతున్నారు. తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఫ్యాన్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించి ట్రైలర్ ఉండడంతో వారి ఆనందం పట్టలేనంతగా ఉంది. ట్రైలర్ కట్ అదిరిపోయిందని, విజువల్స్ హాలీవుడ్ రేంజ్‌లో ఉన్నాయని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. పవర్‌ఫుల్ డైలాగ్స్, అనిరుధ్ మ్యూజిక్, హై విజువల్స్‌తో ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్‌లో బ్లాక్‌బస్టర్ అవ్వడం కన్‌ఫామ్ అని ఫ్యాన్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. విజయ్ ఈ సినిమాలో రాయలసీమ యాసలో మాట్లాడటం సినిమాకే హైలైట్‌గా మారింది. "రాక్షసులందరికీ రాజుగా" అన్న డైలాగ్ ఇప్పటికే వైరల్ అవుతుండగా.. ఈ డైలాగ్స్‌కి ఫుల్ విజిల్ ఫెస్ట్ అని థియేటర్స్ తగలబడతాయని అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, డైలాగ్స్, మ్యూజిక్ అన్నీ ఫ్యాన్స్‌కు గూస్బమ్స్ తెప్పించాయి. ట్రైలర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. అనిరుధ్ మ్యూజిక్ కిల్లర్%ౌ% ట్రైలర్ సినిమా రేంజ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లిందని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇప్పటివరకు ఫీల్‌గుడ్, ఎమోషనల్ సినిమాలు తీసి అపజయం ఎరుగని డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి టేకింగ్ అదిరిపోయిందని, అతని నుంచి ఈ తరహా సినిమా ఊహించలేదని, సితార ఎంటర్ టైన్ మెంట్స్ పెట్టిన ప్రతీ రూపాయి కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇంకా ట్రైలర్‌లో అన్న కోసం తమ్ముడు చేసిన సాహస యాత్ర, వారి బాండింగ్‌ను చూపిన విధానం, వారు ఒకరికి తెలియకుండి మరొకరు పోటీ పడడం తలుచుకుంటేనే పిచ్చెక్కుతుందని విజయ్ డైహార్డ్ ఫ్యాన్స్ తమ ట్వీట్లతో హైప్ పెంచేస్తున్నారు. అయితేఇంతకు ముందు కన్నా ఈ చిత్రంలో విజయ్ హావభావాల విషయంలో మంచి మార్పు కనిపించిందని డైలాగ్ డెలివరీ విషయంలో ఇంకా కాస్త పరిణితి సాధించాల్సి ఉంది అంటూ హితవు పలుకుతున్నారు. మొత్తంగా చూస్తే.. 'కింగ్డమ్' ట్రైలర్‌తో విజయ్ దేవరకొండ మాస్ ఆడియన్స్‌ను, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఒకేసారి టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది.. స్టైలిష్ యాక్షన్, పవర్‌ఫుల్ డైలాగ్స్, అనిరుధ్ మ్యూజిక్ ఇవన్నీ కలిసి బిగ్ స్క్రీన్ ఎక్స్‌పీరియన్స్ మరో రేంజ్‌లో ఉండబోతుందని ట్రైలర్ చెప్పకనే చెప్పింది. ఈ ట్రైలర్ అనంతరం కింగ్డమ్ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటాయి. సోషల్ మీడియాలో హడావుడి చూస్తుంటే, ఈ సినిమా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అవుతుందని నెటిజన్లు ఫిక్స్ చేస్తున్నారు.

# సెప్టెంబరు 9 నుంచి ఆసియా కప్




**-టోర్నీ వేదిక యూఏఈ...**
**-14, 21న ఇండో-పాక్ మ్యాచ్‌లు...**
**-గ్రూప్ ఎ: భారత్, పాకిస్థాన్, ఒమన్, యూఏఈ...**
**-గ్రూప్ బి: శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, హాంకాంగ్...**

పురుషుల ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ సెప్టెంబరు 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మొహిసిన్ నఖ్వీ శనివారం వెల్లడించాడు. ప్రధాన ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూపు నుంచి తలపడనున్నాయి. ఈ రెండు జట్ల మధ్య సెప్టెంబరు 14న దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో మ్యాచ్ జరగనుంది. ఆపై సూపర్ ఫోర్‌లో భాగంగా సెప్టెంబరు 21న భారత్-పాక్ మరోసారి ఢీకొంటాయి. ఇక..రెండు జట్లు కనుక ఫైనల్‌కు చేరితే ముచ్చటగా మూడోసారి తలపడతాయి. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విడదీశారు. ప్రతి గ్రూపులో తొలి రెండు స్థానాలలో నిలిచిన జట్లు సూపర్-4కి చేరతాయి. సూపర్-4లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో తలపడుతుంది. సూపర్-4 నుంచి రెండు జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబరు 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టోర్నీని టీమిండియా ఆరంభిస్తుంది. 19న ఒమన్‌తో తలపడుతుంది. భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరిగే అవకాశముంది.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com